సాయుధ పోరాట వీరుడు బీఎన్



సూర్యాపేట అర్బన్ : బీఎన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తుంగతుర్తిలో బీఎన్ స్తూపాన్ని ఆవిష్కరిస్తున్న ఎంసీపీఐయూ నాయకులు

సూర్యాపేట అర్బన్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు భీంరెడ్డి నరసింహారెడ్డి (బీఎన్) అని జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం భీంరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని 60ఫీట్ల రోడ్డులో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, మల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.

బీఎన్ ఆశయాలను సాధించాలి

భీంరెడ్డి నరసింహారెడ్డి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వరికుప్పల వెంకన్న, పూర్వ మిత్ర మండలి అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య అన్నారు. భీంరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని 60ఫీట్ల రోడ్డులో అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, సీపీఎం నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, చెరకు యాకలక్ష్మి, దేవత్ కిషన్ నాయక్, చేరుకు సత్యం పాల్గొన్నారు.

రైతాంగ పోరాటంలో బీఎన్ పాత్ర మరువలేనిది

తుంగతుర్తి : రైతాంగ సాయుధ పోరాటంలో బీఎన్ పాత్ర మరువలేనిదని ఎంసీపీఐయూ జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. శుక్రవారం భీంరెడ్డి నర్సింహారెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఎన్ స్తూపాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ జాతీయ కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి నజీర్, మల్లు కపోతం రెడ్డి, జీడి భిక్షం, గుండగాని రాములు గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, కోట రామస్వామి పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధుడు..

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీంరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా సీపీఎం నాయకులు శుక్రవారం కొత్తగూడెం గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, నాయకులు తాటి విజయమ్మ, పల్లా సుదర్శన్, ముత్తయ్య, ఎల్లయ్య, లచ్చయ్య, యాదగిరి, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువకు బీఎన్ పేరు పెట్టాలి

తిరుమలగిరి : గోదావరి జలాల సాధన కోసం పోరాటం చేసిన మాజీ పార్లమెంట్ సభ్యుడు భీంరెడ్డి నరసింహారెడ్డి పేరును ఎస్సారెస్పీ కాలువకు పెట్టాలని మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం భీంరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతిని తిరుమలగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు బూరుగుల ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాదగిరి, లక్ష్మయ్య, చేను శ్రీనివాస్, ఎల్లయ్య, మల్లయ్య, వంగరి బ్రహ్మం, రెహమాన్, చాంద్ భాష పాల్గొన్నారు.

అర్వపల్లి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ భీంరెడ్డి నర్సింహారెడ్డి 17వ వర్ధంతిని శుక్రవారం అర్వపల్లిలో పూలే-అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, మల్లు కపోత్తంరెడ్డి, పోరెళ్ల లక్ష్మణ్, చేను శ్రీనివాస్, బూర్గుల ప్రభాకర్, కొండల్, శ్రీరాం, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు భీంరెడ్డి నరసింహారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, బీఎన్ స్మారక కమిటీ అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య అన్నారు. శుక్రవారం భీంరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని ప్రగతినగర్‌లో బీఎన్ ఘాట్ వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా అధ్యక్షుడు ఎల్లంల యాదగిరి, బూర్గుల ప్రభాకర్, బ్రహ్మం, చేను శ్రీను, పోరెల్ల లక్ష్మయ్య, అబ్రహం, జంపాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : కొత్తగూడెంలో..



తిరుమలగిరి : నివాళులర్పిస్తున్న నాయకులు



అర్వపల్లిలో..

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మద్దిరాల : చిన్ననెమిల గ్రామంలోని 11కేవీ విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

నూతనకల్ : మాచనపల్లి గ్రామానికి శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. 11కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నాగారం : మండల కేంద్రంలోని 33/11కేవీ, ఫణిగిరిలోని 33/11కేవీ సబ్‌స్టేషన్ యార్డుల నందు విద్యుత్ మరమ్మతుల కారణంగా నాగారం, వర్ధమానుకోట, డి.కొత్తపల్లి, నర్సింహులగూడెం, మాచిరెడ్డిపల్లి, ఈటూరు, ఫణిగిరి, మామిడిపల్లి, అనంతారం, మాలిపురం గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వీరజవాన్‌కు ఘన నివాళి

తాళ్లగడ్డ (సూర్యాపేట) : దేశ సరిహద్దులో పాకిస్తాన్‌తో జరుగుతున్న భీకర పోరులో వీరమరణం పొందిన భారత జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి బంజారా ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడారు. దేశ రక్షణలో వీర జవాన్ మురళి నాయక్ ప్రాణ త్యాగం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మోతీలాల్ నాయక్, సైదా నాయక్, లింగా నాయక్, మంగ్తా నాయక్, మంగ్యా నాయక్, రాములు నాయక్, శ్రవణ్ నాయక్, దశరథ నాయక్, సేవ్యా నాయక్, దస్రు నాయక్, రాందాస్ నాయక్, రవీందర్ నాయక్, వాసు, దిలీప్, నరేందర్ పాల్గొన్నారు.

పేదలకు ఆసరాగా ముఖ్యమంత్రి సహాయనిధి



సూర్యాపేటలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న వేణారెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డి

భానుపురి: పేదలకు సీఎం సహాయ నిధి ఎంతో ఆసరాగా నిలుస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రూ.19లక్షల విలువైన 36 చెక్కులను లబ్ధిదారులకు వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచడమే కాకుండా పెద్ద సంఖ్యలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కొమ్మాల గ్రామానికి చెందిన కొడగాని శ్రీనివాస్ అనారోగ్యానికి గురికాగా వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అతడికి ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.17,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించారు. ఆ చెక్కును స్థానిక నాయకులు శుక్రవారం శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, మందడి పూర్ణచంద్రారెడ్డి, కుక్కడపు సైదులు, ప్రవీణ్, వెంకటాద్రి, సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి, ఉదయ్, సైదులు, శేఖర్‌రెడ్డి, ధర్మాజీ, వెంకటయ్య, నర్సింహ, వెంకన్న పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన




ఆత్మకూర్ (ఎస్) : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ వేణుమాధవ రావు

మద్దిరాల : ధాన్యం కాంటాలను వేగవంతం చేయాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శుక్రవారం గోరెంట్ల గ్రామంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు కాంటాలను త్వరగా పూర్తి చేయాలని ఆర్డీఓ వేణు మాధవరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాత సూర్యాపేట ఐకేపీ, నెమ్మికల్ పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికిషోర్ శర్మ, ఏపీఎం మంజుల, ఆర్ఐ స్వప్న, సీసీ చందు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : నెలల తరబడి కాంటాలు కాకపోవడం, అకాల వర్షాలు పడుతుండటంతో ధాన్యం తడిసి మొలకెత్తుతోందని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య అన్నారు. శుక్రవారం తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి నెలరోజులు దాటుతున్నా కాంటాలు కావడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, ఉప్పుల పద్మ, రాములు, వెంకన్న, మల్లయ్య, అంజయ్య, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

చివ్వెంల : మోదిన్‌పురం గ్రామానికి చెందిన న్యాయవాది ఉట్కూరి సైదులు తండ్రి ఉట్కూరి జానయ్య (71) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. అతడి మృతదేహాన్ని సూర్యాపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, జాయింట్ సెక్రటరీ దావుల వీరప్రసాద్, లైబ్రరి సెక్రటరీ దరావత్ వీరేష్ కుమార్, న్యాయవాదులు మీసాల శ్రీనివాస్, శ్రీనాథ్ యాదవ్ పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై కళాజాతా

నాగారం : గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. యువత భవిష్యత్తుపై దృష్టి పెట్టి ఉత్తమ జీవనం గడపాలని సూచించారు. అనంతరం సన్న బియ్యం, భూ భారతి చట్టం, పరిసరాల పరిశుభ్రత తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది ప్రవంతి, పోతరాజు శిరీష పాల్గొన్నారు.

భారత సైన్యానికి మద్దతుగా ఆలయంలో పూజలు



జాతీయ జెండాలు పట్టుకొని పూజలు చేస్తున్న నాయకులు, భక్తులు

అర్వపల్లి: ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌పై ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా శుక్రవారం స్థానిక శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను చేతపట్టుకొని సైనికులకు మద్దతుగా నినాదాలు చేశారు. పాక్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, ధర్మకర్త జెగ్రిపోతుల సోమయ్య, కాంగ్రెస్ గ్రామశాఖల అధ్యక్షులు మేకల రాంబాబు, దోరెపల్లి మధు, ఎల్లెంల కొమిరెల్లి, బింగి కృష్ణమూర్తి, మేకల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న బడిబాట ప్రచారం



కొమ్మాలలో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి : బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తిరుమలగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కసిరెడ్డి అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో శుక్రవారం జెడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా తమ పాఠశాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి. శేఖర్, ఉపాధ్యాయులు భాస్కర్, స్నేహ, సంధ్యారాణి, సూర్య, హరీష్, మాధవి, లింగయ్య, శ్రీనివాస్, మంగ, సైదులు, హెల్త్ అసిస్టెంట్ ఊర్మిళ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి



పెన్‌పహాడ్‌లో నారీ టీస్టాల్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్ : మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో పెన్‌పహాడ్ సంఘ బంధం సభ్యులు ఏర్పాటు చేసిన నారీ టీస్టాల్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. సమభావన సంఘాల ద్వారా మహిళలు అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ రకాల పథకాలను అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మేకల రమణ, ఏపీఎం అజయ్‌నాయక్, శ్రీనిధి మేనేజర్ జ్యోతి, స్వరూప, పద్మావతి, ఆశ, లత, జ్యోతి, విజయ, పాల్, సైదులు, హుస్సేన్, సెర్ప్, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రుగొండ ఉత్సవాలను జయప్రదం చేయాలి



చివ్వెంల : జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఆహ్వాన కరపత్రం అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : మే 10నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉండ్రుగొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చకిలం కృష్ణకుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు ఆదూర్తి రామయ్య కోరారు. శుక్రవారం పట్టణంలోని సంతోషి మాత ఆలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కృష్ణమోహన్, మహేశ్వరం రవిచంద్ర, రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మీకాంత్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఆహ్వానం

చివ్వెంల : ఉండ్రుగొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామి జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం న్యాయమూర్తి చాంబర్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారదకు ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చకిలం క్రిష్ణకుమార్, గుండా శ్రీనివాస్, బోనగిరి విజయ్ కుమార్, కలకోట నర్సయ్య, అబ్బూరి వినోద్ కుమార్, గోపారపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- డీఎంహెచ్ఓ కోటాచలం



ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

సూర్యాపేటటౌన్ : రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ అన్నారు. ఈ నెల 12న నర్సింగ్ డే సందర్భంగా తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గాజుల నరేష్ ఆధ్వర్యంలో 50 మంది నర్సింగ్ ఆఫీసర్స్ రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఓలు డాక్టర్ జనార్దన్, వినయ్, తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శివసాయి, జిల్లా అధ్యక్షుడు కొండల్, జిల్లా జనరల్ సెక్రటరీ నాగరాజు, తలారి స్వప్న, దుర్గాప్రసాద్, పి.రాజురాజీవ్, జగన్, శ్రీకాంత్, శేఖర్, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఆలయ అర్చకులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతున్నట్లు ఆల య ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు, కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో 108 కలశములతో ఉత్సవ ఆరంభ తిరుమంజన స్నపనం నిర్వహించి అంకురార్పణతో ఉత్సవాలను ప్రారంభించారు.

నేడు యగ్నశాలలో అగ్నిప్రతిష్ఠ..

శనివారం ఉదయం 10 గంటలకు యాగశాలలో అగ్నిప్రతిష్ఠ నిర్వహించనున్నారు. పదిన్నర గంటలకు ధ్వజారోహణ నిర్వహించి గరుడ ముద్ద ప్రసాదం అందజేయనున్నట్లు అర్చకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఏఐవైఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేట అర్బన్ : ఈ నెల 15నుంచి 18వతేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి నగరంలో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు యువతకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎడెల్లి శ్రీకాంత్, పట్టణ కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎడెల్లి శ్రీకాంత్, మాధవరపు వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి

నాగారం : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అసైన్డ్, బంజరు ఇనాం భూములకు పట్టాలిచ్చి పేదలను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం ధర్మ సమాజ పార్టీ(డీఎస్పీ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ పార్టీ జిల్లా కన్వీనర్ డి.విజయరామరాజు మాట్లాడారు. ఎంతో మంది పేద రైతులు ఇనాం, పంచరాయి, అసైన్డ్ భూములలో పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా కోకన్వీనర్ నిరంజన్‌యాదవ్, సీహెచ్ నాగార్జున, పేరాల శ్రీనివాస్, బెల్లు వీరయ్య, పేరాల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ శిబిరం

అర్వపల్లి : క్షయరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ కోరారు. జాజిరెడ్డిగూడెంలో శుక్రవారం క్షయ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితులకు వైద్యపరీక్షలు చేశారు. క్షయ వ్యాధిని ప్రారంభంలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు. కార్యక్రమంలో టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ఎల్‌టీ. చొక్కయ్య, సూపర్‌వైజర్ లలిత, హెల్త్ అసిస్టెంట్లు సైదమ్మ, శకుంతల, ఆశా కార్యకర్తలు, నాగమ్మ, పద్మ, సైదమ్మ, వసంత, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

నాగారం : తనను, తన కుటుంబాన్ని మానసికంగా వేధించి, తన తల్లి మృతికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన వట్టె పుల్లయ్య తెలిపారు. అనంతరం శుక్రవారం నాగారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫణిగిరిలో తనకున్న 5.8ఎకరాల వ్యవసాయ భూమిలో వరిసాగు చేశానని తెలిపారు. అయితే ఆ భూమిని అక్రమంగా కాజేయాలనే ఉద్దేశంతో తన వదిన వట్టె విజయ, గైగుళ్ల ప్రశాంతి, గైగుళ్ల శ్రీధర్‌లు గ్రామానికి చెందిన కొంతమంది పెద్దమనుషులతో కలిసి వరి పంట కోయకుండా అడ్డుకున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కూడా తన వదినకే వత్తాసు పలికి తనను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి మానసికంగా వేధించారని ఆరోపించాడు. వరిపొలం కొయ్యకుండా అడ్డుకోవడంతో తన తల్లి మనస్థాపానికి గురై ఏప్రిల్ 19న పురుగుల మందు తాగి మృతి చెందిందని తెలిపాడు. ఈ ఘటన జరిగి దాదాపు ఇరవై రోజులు గడుస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తాను మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించి తన తల్లి మృతికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

క్లుప్తంగా

మతోన్మాదంపై పోరాడాలి

సూర్యాపేట అర్బన్ : మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీడబ్ల్యూసీ గోదాములో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫాసిజంపై ఎర్రసైన్యం గెలుపు 80వ వార్షికోత్సవ సభలో పాల్గొని మాట్లాడారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరి రావు అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవ సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు, జిల్లా నాయకులు చిన్నపంగా నరసయ్య, సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్, సీడబ్ల్యూసీ హమాలీ యూనియన్ అధ్యక్షుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : జిల్లా కేంద్రంలోని సాహితీ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వైద్యాధికారి కోటాచలంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య, మండల అధ్యక్షుడు చింత సైదులు, నాయకులు సాయి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ డాక్టర్లు, ఆస్పత్రులపై..

సూర్యాపేట అర్బన్ : అనుమతులు, అర్హతలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ డాక్టర్లు, ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంవీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో చాలా ప్రైవేట్ ఆస్పత్రులు ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్నాయని ఆరోపించారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



గోపగాని రవికుమార్‌ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు


భానుపురి: ఆత్మకూర్(ఎస్) మండలం బొప్పారం గ్రామానికి చెందిన గోపగాని రవికుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా రాజీనామా చేసి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్‌లో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిల సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్ల కరుణాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు కందాల రాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపాక అనిల్ పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి 13వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అర్చక బృందం తెలిపారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా శుక్రవారం విష్ణు సహస్ర పారాయణం, అధ్యయనోత్సవం నిర్వహించారు. 10న నమ్మాళ్వార్ పరమపద ఉత్సవం, తీర్థ ప్రసాద గోష్టి, 11న అధ్యయనోత్సవ పరిసమాప్తి, స్వస్తి వాచకం, విశ్వక్సేన పూజ, పుణ్యాహ వాచనం, రక్షాబంధనం, 12న ద్వార తోరణ పూజ, కుంభారాధన, బలిహరణం, గరుడ హోమం, గరుడ ముద్ద కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే రాత్రి దేవుడి కల్యాణం నిర్వహిస్తారు. 13న ప్రాతః ఆరాధన, ఆరగింపు, నిత్య హోమం, బలిహరణం, మహా పూర్ణాహుతి, చక్రతీర్థం, శ్రీ పుష్పయాగం తదితర కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు పూర్తికానున్నట్లు అర్చక బృందం, గోదా గోష్టి సభ్యులు తెలిపారు.

అర్హులందరికీ ఇవ్వాలి

తిరుమలగిరి : అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. పథకాలను అనర్హులకు అందిస్తే బీజేపీ తరపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ రెడ్డి, కొండ సోమయ్య, మేడబోయిన యాదగిరి, వై. ధీన్ దయాళ్, వెంకట్ రెడ్డి, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు